


**సూర్య** నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 16 నవంబర్ 2024 5 పేజీలు



### కన్నుల పండుగగా

# శ్రీవారి రథోత్సవం

## -వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

## - గోవింద నామస్మరణతో మారుమోగిన నింబచల క్షేత్రం

**సూర్య,భీమ్‌గల్**

మండలంలోని లింబాద్రి గుట్టపై శ్రీలక్ష్మీ నృసింహుని కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి శుక్రవారం నాడు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో శ్రీ నింబాచల క్షేత్రం పులకించిపోయింది . బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబి పార్ధసారథి, నంబి విజయసారథి, నంబి వాసు దేవాచార్యులు ఇతర అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి రథ ప్రతిష్ట జరిపారు. శ్రీమన్నారాయణుడిని ఆహ్వానించి (మిగతా 2లో)







### పోల్కంపేటలో గోమాతను గొడ్డలితో

# నరికి చంపిన దుండగులు

- నిందితులను త్వరలో పట్టుకుంటాం డీఎస్పీ
- డాగ్ స్వాడ్,క్లూస్ టీం తో విచారణ
- పోలీస్ అదుపులో అనుమానితులు
- నిందితులను కఠినంగా శిక్షించాలి గ్రామస్తుల డిమాండ్

**సూర్య లింగంపేట్**

గోమాతను గొడ్డలితో నరికి చంపిన సంఘటన కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది.గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన చాకలి కాంతం పది పశువులను గ్రామంలోని ఊరు చివరన ఉన్న రావు సింగ్ ఖాళీ స్థలంలో కట్టి వేశాడు. ఉదయం మేతకు తీసుకువెళ్దామని పోయేసరికి ఆవు రక్తపు మడుగులో కనిపించడంతో బాధితుడు ఆవేదనకు గురయ్యాడు విషయాన్ని గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు పోలీసు బృందంతో పోల్కంపేట గ్రామాన్ని చేరుకొని ఆవు హత్యకు గురైన స్థలాన్ని పరిశీలించి నిందితులను త్వరలో పట్టుకుంటామని గ్రామస్తులు తెలిపారు.



గ్రామస్తులు డాగ్ స్క్వాడ్‌తో విచారణ జర్పించాలని కోరారు. వెంటనే పోలీసులు డాగ్ స్క్వాడ్‌ను రప్పించగా ఆవు హత్యకు గురైన స్థలం నుండి మెదక్ వైపు జాలు కాలువ ప్రాంతం వరకు వెళ్లి వెను తిరిగాయి. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని (మిగతా 2లో)

### కందకుర్తి గోదావరి నదికి

# పోటెత్తిన భక్తులు

## - శివాలయం వద్ద భక్తుల పూజలు
## - నదిలో దీపాలను వదులుతున్న భక్తులు

**సూర్య రెంజల్ :**

మహా పుణ్యక్షేత్రం అయినటువంటి కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి భారీ ఎత్తున భక్తులు పోటెత్తారు. శుక్రవారం కార్తీకమాసంలో కావడంతో నదికి భక్తులు భారీగా తరలివచ్చి నదిలో స్నానాలను ఆచరించి, శివలింగాలను ఏర్పాటు చేసి, కార్తీకం మాసంలో మహా శివునికి ఇష్టమైనటువంటి ఉసిరి దీపాలతో జ్యోతులను వెలిగించి, మట్టి, పిండి ప్రమిదలలో కూడా దీపాలను వెలిగించి, మహా శివునికి నైవేద్యాలను సమర్పించి, గోదావరి నదిలో దీపాలను వదిలి మొక్కులు చెల్లించుకున్నారు. దీపావళి తర్వాత 15 రోజులపాటు కార్తీక మాసం ప్రారంభం కావడంతో మహిళలు భక్తులు ఉదయం- సాయంత్రం వేళలో తులసి కోటల వద్ద జ్యోతులను వెలిగించి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకున తులసి కోటల వద్ద శ్రీకృష్ణుని ప్రతిమలను ఏర్పాటు చేసి ఉసిరి చెట్టుకు-తులసికి కళ్యాణం జరిపించి ఉసిరి దీపాలను వెలిగించి మొక్కులను చెల్లించుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున కొందరు 365 రోజుల సంబంధించిన ఒత్తులు కూడా గోదావరి నది ఒడ్డున మరియు తులసి కోటల ముందు దీపాలను వెలిగించి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.







# ఇదర్ "దేకో" జరా... 2లో..

## - ఆర్మూర్ లో "ట్రా"ఫికర్ ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు...

## - నిబంధనలపై అవగాహన అవసరం

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి.**

# జర ఆలోచించండి

**సూర్య మోర్తాడ్** 2లో..





# కన్నుల పండుగగా శ్రీవారి రథోత్సవం

(మొదటి పేజి తరువాయి)

షోడశోపచార పూజలు నిర్వహించారు. రథ ప్రథమ స్థలమందు గరుత్మంతునికి ప్రాణప్రతిష్ఠ గావించారు. రథానికి జీవకళ చేకూర్చేందుకు తత్వన్యాస మొనరించారు. రథచక్రాలలోలోకి ప్రతాప వంతుడైన వాయు పుత్రుని ఆహ్వానించారు . స్తంభాది మొదలగు అభిమాన దేవతలకు రథ శక్తి హెూమం నిర్వహించారు. రథాన్ని లాగేందుకు తక్షకుడిని, కర్కోటకుడిని ఆహ్వానించి ప్రాణ ప్రతిష్ట చేశారు. రథ ప్రతిష్ట సంపూర్ణ ఫలం కోసం హెూమం పూర్ణాహుతి నిర్వహించి అగ్నిహెూత్రానికి ప్రత్యేక పూజలు చేశారు. శాస్త్రప్రోక్తమైన రథ ప్రతిష్టా హెూమముచే జీవకళలు ఉట్టి పడునట్టు రథము స్వర్ణాలంకార శోభతమై, నాలుగు దిక్కులకు నాలుగు దిక్కులకు భగవంతుని పఠములను అలంకరించారు. రథము యొక్క మూడవ తలములో గల భగవంతుని సింహాసన స్థలం లో శ్రీ లక్ష్మీ నృసింహుని మోయుటకు సిద్ధముగా ఉన్న గరుత్మంతునితో అలారారే మహారథమునకు పూర్వ ప్రతిష్టా కుంభముచే ప్రోక్షణ నొనరించి అష్ట దిక్కులకు బలి ప్రధానమొనరించారు. శ్రీ లక్ష్మీ నృసింహుడు మూడవ తలమున ఆశీనులను జేసీ మంగళహారతి నొసంగిన తరవాత భక్త జనులందరు జయ గోవింద అను శబ్దములు, డప్పుల చప్పుల్లు, మంగళ వాయిద్యాలు మొగుతుండగా ఉప్పొంగిన భక్తితో రథ భ్రమణము గావించారు. రథముపై ఆశీనులైన శ్రీ కేశవుని ( శ్రీ లక్ష్మీ నృసింహుని ) చూసిన వారికి పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం.

## పోటెత్తిన భక్తజనం

రథోత్సవాన్ని పురస్కరించుకుని గర్భాలయంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుండే బారులు తీరారు .వివిధ దూరప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు హాజరయ్యారు. వేకువ జాము నుండి పుష్కరిణి వీధుల నుండి మెట్ల మార్గం గుండా గర్భాలయం లో స్వామి వారి వరకు రద్దీ కనిపించింది. జాతరను పురస్కరించుకుని అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి స్వర్ణాలంకరణ చేశారు. దేదీప్యామానమైన స్వామిని దర్శించుకుని భక్తులు తన్మయత్నం చెందారు.

## రథోత్సవంలో ప్రముఖులు

లింబాద్రి క్షేత్రంపై శుక్రవారం నిర్వహించిన రథోత్సవంలో ప్రముఖులు పాల్గొన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, తెలంగాణ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, సురేందర్ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పని ట్రాఫిక్ తిప్పలు

లింబాద్రి గుట్ట జాతరకి వేలాదిగా భక్తులు రావడంతో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి అనిల్,రాష్ట్ర సహకార కో ఆపరేటివ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కాలినడకన గుట్ట పైకి నడిచి వెళ్ళారు. పోలీసుల అంచనా తప్పింది. దాంతో భక్తులకు ముప్పు తిప్పలు తప్పలేదు. దాంతో సుమారు రెండు కిలోమీటర్లు ట్రాఫిక్ నిలిచింది. ట్రాఫిక్ నుండి బయటకు వచ్చేందుకు భక్తులు నానా తిప్పలు పడ్డారు. కార్లు, బైక్ లు, ఆటో లు ఇష్టా రాజ్యాంగ నడిపారు. భక్తులు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించలేదు. దాంతో భక్తులు స్వామి దర్శనం అటుంచి ట్రాఫిక్ తిప్పలు తప్పితే చాలు అనుకునే పరిస్థితి నెలకొంది. స్వామి కొండకు చేరాలన్నా, కొండ నుండి భీమ్‌గల్ వరకు చేరాలన్నా సుమారు గంటన్నర పట్టింది. ఒక ఎమ్మెల్యే శ్రీ వారి రథోత్సవం తిలకించేం దుకు కొండకు చేరుకోవడానికి సుమారు రెండు గంటలు పట్టిందంటే ట్రాఫిక్ సిట్యుయేషన్ అర్థం చేసుకోవచ్చు. ఎమ్మెల్యే తన కన్వయ్ వదిలి కాలి నడకలో కొండకు తన అనుచరులతో చేరుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు అయ్యింది పోలీసుల పరిస్థితి. జాతర కు వచ్చే భక్తులను తక్కువ అంచనా వేయడం, గతంలో ఉన్న కార్ పార్కింగ్ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తులు గెస్ట్ హౌస్ లు కట్టడం కూడ ట్రాఫిక్ సమస్య కు కారణం అయ్యిందనే తెలుస్తోంది. ఏది ఏమైనా పార్కింగ్ సమస్య పై భక్తుల నుండి తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి.


# పోల్కంపేటలో గోమాతను గొడ్డలితో నరికి చంపిన దుండగులు

(మొదటి పేజి తరువాయి)

దర్యాప్తు ప్రారంభించామని డిఎస్పి పేర్కొన్నారు. పోల్కంపేట గ్రామానికి చెందిన ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. లింగంపేట్ వైద్యాధికారి హన జోనస్ గోమాతకు పంచనామ నిర్వహించారు. గోమాతకు గ్రామస్తులు,బజరంగ్ దళ్ సభ్యులు వినోద్ అంత్య క్రియలు చేశారు. ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్,సిసిఎస్ శ్రీనివాస్, లింగంపేట్ ఇన్చార్జి ఎస్సై ప్రకాష్ నాయక్,30 మంది పోలీసులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య రెంజల్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వే పనితీరును రెంజల్ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని దండిగుట్ట, కళ్యాపూర్ మరియు ఇతర గ్రామాలలో చేపడుతున్నటువంటి సర్వే ను పరిశీలించి ఎన్యుమరైటర్లకు పలు సూచనలను చేపట్టారు. కుటుంబ సమగ్ర సర్వే వివరాలను ఫారాలలో ఇంపే సమయంలో ఎటువంటి తప్పులు లేకుండా వారి యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే సమయం దగ్గర పడుతున్న సందర్భంగా మరింత వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు నవీన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జర ఆలోచించండి

**సూర్య మోర్తాడ్**

వ్యవసాయ వ్యర్థలా విషయంలో రైతులు అవలంబిస్తున్న తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులు, చెత్తకుప్పలుగా తయారు అవుతున్నాయి. రోడ్లపై పంటల అరబోతల వల్ల ఇప్పటికే అనేక ప్రమాధాలు జరిగి చాలా మంది మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి. రహదారుల శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు జరుగుతున్న ప్రమాధాలు రైతులలో ఏమాత్రం మార్పు తీసుకురావడం లేదు. పంట వ్యర్థాలను రోడ్ల పైన వదిలేసే ముందు జర ఆలోచించమని వాహనదారులు కోరుతున్నారు. రోడ్ల పక్కనే చెట్ల కొమ్మలను సైతం పారవేస్తున్నారు. రాత్రి సమయంలో కొంచెం రోడ్డు ప్రక్కకు వాహనదారులు వెళ్ళారంటే ఇక అంతే సంగతులు. ఆ ప్రమాదాన్ని ఊహించలేము. రోడ్ల ప్రక్కనే చెత్తను కాల్చివేస్తుండటంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో రైతుల వద్ద పాడి పశువులు ఎడ్ల బండ్లు ఉన్న సమయంలో వరి గడ్డి మక్క చొప్ప తదితర పంట వ్యర్థాలు జాగ్రత్తగా నిలువ చేసుకునే వారు. పాడి తగ్గిపోవడం, వ్యవసా యానికి సంబందించిన మెరుగైన పరికరాలు అందుబా టులోకి రావడంతో గ్రామాలలో పశు సంపద దాదా పుగా తగ్గిపోయింది. ముఖ్యంగా అన్ని రకాల పంటల కోతలకు యంత్రాలనే వినియోగిస్తున్న నేపథ్యంలో పంట వ్యర్థాలు పెరిగి పోతున్నాయి. ఇంతకుముందు పంటలను జాతీయా రహదారుల పైనే ఆరబోసేవారు. అక్కడే తూకం వేసి అక్కడినుండి నేరుగా గిడ్డంగులకే సరుకు తరలించే వారు. రోడ్ల పై ప్రమాదాల సంఖ్య పెరిగిపోవడంతో జాతీయ రహదారుల శాఖ అధికారులు, పోలీసులు పగడ్బందీ చర్యలు చేపట్టడంతో ఇటీవలి కాలంలో జాతీయ రహదారులపై పంటల తూకలు, ఆరబోతలు, తగ్గిపోయాయి. కానీ గ్రామీణ రహదారులపై మాత్రం ఈ దృశ్యాలు అనువనువునా కనిపిస్తాయి. దాదాపు అన్ని గ్రామాల రోడ్లు డబుల్ రోడ్లు గా మార్చేశారు. డబుల్ రోడ్లు వేయడంతో సగం రోడ్డు రైతుల పంటల ఆరబోతలకే సరిపోతుంది. పంటల నూర్పిడి తరువాత మిగిలిన చెత్త ను, చివరకు కలుపు తీసిన గడ్డిని కూడ రోడ్ల పైనే విచ్చలవిడిగా పారవేస్తున్నారు. ఎండిన తరువాత అక్కడే కాల్చి వేస్తున్నారు. దీంతో ఒక్కొక్క సారి రోడ్డు అంతా పొగతో నిండి పోతుంది. వరికోతమిషన్ ల తో కోతలు కొస్తున్న నేపథ్యంలో మిగిలిన గడ్డి చెత్తను అక్కడే కాల్చి వేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతవరకు బాగానే ఉన్న మండుతూ వస్తున్న మంటలు రోడ్ల పక్కన పారవేసిన చెత్తకు కూడ అంటుకుంటుంది. ఈ పరిస్థితి జాతీయ రహదారుల పైన కూడ జరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గ్రామీణ రహదారులపైన ఆరబోసిన పంటలను రాత్రి సమ యంలో అక్కడే కుప్పలుగా పోసి పాల్తీన్ కవర్ లు కప్పేసి ఉంచుతున్నారు. దీని వల్ల రాత్రి సమయంలో వేగంగా వచ్చే వాహనాలు వాటిని గుర్తించే లోపునే ప్రమాదాలకు గురవుతున్నారు. గడిచిన నాలుగైదు సంవత్సరాలలో అనేక మంది మృత్యు వాత పడ్డారు. పోలీసులు కూడ ఈ బాధిత జాబితాలో ఉండటం గమనార్హం. ఇట్టి ప్రమాదాల పై రైతులు కొద్దిగా ద్రుష్టి సారించి పంట వ్యర్థలా విషయంలో కొద్దిగా జాగ్రత్తలు తీసుకుంటే భాగుంటుందనే అభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి.

# ఇదర్ "దేకో" జరా...

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి.**

మానవుడు కంప్యూటర్ యుగములో పయనిస్తున్నప్పటికీ తమ విధులు, బాధ్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే చెప్పొచ్చు. ట్రాఫిక్ రూల్స్ తెలియని వాహనదారులు తమ ఇష్టం వచ్చిన రూట్లలో వాహనాలు నడుపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై సంబంధిత అధికారులు వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, పెర్కిట్ తదితర గ్రామాలలో రోజురోజుకు వాహనదారుల సంఖ్య పెరుగుతూ ఉంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, బస్సులు తదితర వాహనాలతో పట్టణం నిత్యం రద్దీగా ఉంటుంది. ఆర్మూర్ లో ఇటీవల నూతనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటయింది. ఇందులో ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ విధి నిర్వహణ జరుగుతోంది. అయినప్పటికీ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. అంటే నియమ నిబంధనలు తెలిసే ఉన్నాయా లేవా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. త్రిబుల్ రైడింగ్, చబూల్ రైడింగ్ లతో పాటు రాంగ్ రూట్ లలో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. ఇంతే కాకుండా వాహనదారులు అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తీవ్రంగా గాయ పడడం, మృతి చెందడం వంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయితే ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యవహరించాల్సిన వాహనదారులు బాధ్యతను మరిచి ప్రవర్తించడంతో అమాయకులైన వారి ప్రాణాలకు బాధ్యులుగా మిగిలి ఉంటున్నారని పేర్కొంటున్నారు. కేవలం కేసుల నమోదుతో సరిపెట్టుకోవడం, అంతకంటే ఎక్కువైతే న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవడంతో సరిపోతుంది. కానీ అమాయకులైన వారి నిండు ప్రాణాలు బలి కావడానికి ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆర్థిక స్తోమత లేనివారు మంచాలకే పరిమితమై బ్రతుకులను వెల్లదీస్తున్న సందర్భాలు ఉన్నాయి. కాయ కష్టం చేసి కుటుంబాన్ని పోషించుకోవాలని తపనతో ముందుకు సాగుతుండగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారు మృత్యు రూపంలో వచ్చి బాధితుల గాయాలకు, మరణాలకు కారణమవుతున్నారనే ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన సంబంధిత ట్రాఫిక్ పోలీసులు, మోటర్ వాహనాల అధికారులు దృష్టి సాధించడం లేదనే విమర్శలు ఉన్నాయి. మోటారు వాహనాల అధికారులు డ్రైవింగ్ రాకున్నా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తున్నారనే ఆరోపణ ఉంది. బ్రోకర్ల సహాయంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం అంతా లైసెన్స్ జారీ చేసే అధికారికి తెలిసే ఉంటుందని పేర్కొంటున్నారు. ఆర్మూర్ పట్టణంలో రోజురోజుకు ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం కూడా ఉంది. మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పనిచేయకపోవడంతో వాహనదారులు ఇష్టం వచ్చిన రూట్లో ప్రయాణిస్తున్నారు. కాగా ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, రూల్స్ పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య మాచారెడ్డి**



పాల్వంచ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతుల సమస్యలను ఇబ్బందులను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు,రైతులు మాట్లాడుతూ తహసిల్దార్ జయంత్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ లను తమ మండలం నుండి బదిలీ చేయాలని వినతి పత్రం అందజేశారు, వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామని రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.

## తాడిబిలోలీ వాసికి కమర్షియల్ టాక్స్ లో ఉద్యోగం

**సూర్య రెంజల్ :**



మండలంలోని తాడిబిలోలి గ్రామానికి చెందిన వెలుముల శివకుమార్ కమర్షియల్ టాక్స్ లో ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రూప్ ఫోర్త్ రిజల్ట్ రావడంతో గ్రామానికి చెందిన శివకుమార్ నరసయ్య,మాజీ సర్పంచ్ సునీత కుమారుడు ప్రభుత్వం విడుదల చేసిన గ్రూపులో కమర్షియల్ టాక్స్ లో ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పదవ తరగతిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి, త్రిబుల్ ఐటీ లో ర్యాంకులు సాధించి కష్టపడిన దానికి ప్రతిఫలంగా ఉద్యోగం పొందడం సంతోషంగా ఉందన్నారు.

# లక్కంపల్లి సెజ్ పై ఊసేత్తని సిఎం రేవంత్ రెడ్డి

**- హత్ సే హత్ జోడో పాదయాత్రలో సెజ్ సందర్శించిన రేవంత్ రెడ్డి - ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఉలుకు పలుకు లేదు**

**- సిఎంపై ఎంతో భరోసాతో జిల్లా ప్రజలు**

**సూర్య, నిజామాబాద్ :** యుపిఏ ప్రభుత్వ 2008లో మంజూరైన లక్కంపల్లి సెజ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మారుతున్నా పరిశ్రమల జాడలేదు. ఉపాధిపై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజలకు కలగానే మిగిలిపోయింది. వ్యవసాయ ఆదారిత పరిశ్రమలు వస్తాయనుకున్న రైతుల ఆశలు అడియాసలైనాయి. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించారు. అందులో భాగంగా 'హత్ సే హత్ జూడొ' యాత్రలో భాగంగా నందిపేట్ మండలంలోని లక్కంపల్లి శివారులో ఫుడ్ పార్క్ ను సందర్శించారు. సెజ్ లో పరిశ్రమలు చూసి అధికారులతో కూడా చర్చించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సెజ్లో ఏఅభివృది జరగలేదని విమర్శించారు. సెజ్లో మాజీ ఎంపి కల్వకుంట్ల కవిత పతంజలి పరిశ్రమ, ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తానని మరిచిపోయారని సిఎం అప్పట్లో విమర్శించారు. అదే మాటను సిఎం ఇప్పుడు పట్టించుకొని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలనీ, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రైతులు కోరుతున్నారు. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. సిఎం దృష్టి సారించి సెజ్ సమస్యలు తీర్చాలని నిజామాబాద్ జిల్లా రైతులు, యువత కోరుతున్నారు. నందిపేట్ మండలానికి సమీపంలో గల లక్కంపల్లి శివారులో స్మార్ట్ అగ్రో ఫుడ్ పార్క్ తో సెజ్ ఏర్పాటు చేసారు. 2008లో యుపిఏ అనుమతి ఇచ్చింది. సెజ్లో పరిశ్రమల ఏర్పాటుకు రైతుల నుంచి 429ఎకరాలు సేకరించి నష్టపరిహారం చెల్లించారు. పడావు భూములకు ఎకరానికి 65వేలు, పంట భూములకు 1.50లక్షల నష్టపరిహారం చెల్లించారు. కేంద్ర ఆహారశుద్ది పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిగా నిజామాబాదు జిల్లాలో లక్కంపల్లి శివారులో ఫుడ్ పార్క్ ఏర్పాటుకు 2015లో అనుమతించింది. అవసరమైన స్థల సేకరణ చేసి అభివృద్ధి పర్చి పనులు ప్రారంభించారు. 109 కోట్ల ఖర్చుతో 78 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు భవనాలు, రోడ్లు, విద్యుత్తు సౌకర్యం, ప్రక్క నుంచే నిర్మించిన గుత్ప ఎత్తిపోతల ప్రధాన కాలువ ద్వార నీళ్లు ఉపయోగించుకునేందుకు అన్ని సదుపాయాలు కల్పించింది. కేంద్ర మంత్రి హర్ సిమ్రత్ కౌర్ బాదల్ సెప్టెంబర్2019లో ప్రారంభించారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే వేలాది మందికి ఉద్యోగం దొరుకుతుందని సుమారు 14వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటు లేదు, ఉద్యోగాల జాడలేదు. ప్రస్తుతం పసుపు ప్రాసెసింగ్ యూనిట్ నడుస్తుంది. నాలుగు రైస్ మిల్లులు, పేపర్ బ్యాగ్ ల తయారీ యూనిట్లు కొనసాగుతున్నాయి. నాలుగైదు గోడౌన్ లు, శీతల గిడ్డంగులు ఉన్న పరిశ్రమలు లేక నిరుపయోగంగా ఉన్నాయి. కార్యాలయ గదులు, ల్యాబ్ వృధాగా మిగిలిపోయాయి. ఫుడ్ పార్కులో టమాటతో వివిధ రకాల సాస్ లు తయారీ యూనిట్, సోయ పాలు తయారీ, వేరుసెనగతో నూనెల తయారీ పొద్దుతిరుగుడు, నువ్వులు పంటలనుండి నూనె తయారీ వంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మొక్క జొన్న, జొన్న, పత్తి విత్తనాల నుంచి వివిధ సరుకుల తయారు చేసినందుకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉన్నా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదు. జిల్లా కేంద్రానికి సుమారు 30కిలోమీటర్ల దూరంలో ఈ సెజ్ ఉంది. మహారాష్ట్ర నుంచి పండిన పంటలు తేవడానికి సుమారు 40 –50, కిలోమీటర్ల దూరం ఉంది. ముడి సరుకులు తేవడానికి రవాణ సదుపాయం ఉన్నా పరిశ్రమలు ఏర్పాటు కావడం లేదు. సెజ్ లో అన్ని రకాల పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. అటు వైపుగా ప్రభుత్వాలు కృషి చేస్తాయని జిల్లా ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు.












## ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి

**సూర్య మాచారెడ్డి**

పకృతి విపత్తుల నుంచి మానవ, వృక్ష , జంతు జాతులను కాపాడిన మహనీయుడు కౌండిన్య మహర్షి అని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్లు మురళి గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో కౌండిన్య మహర్షి జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించి మాట్లాడారు .దేశవ్యాప్తంగా కౌండిన్య వారసులు పర్యావరణ రక్షణకై, ప్రజారక్షణకై నిరంతరం పోరాడుతున్నారు అని అన్నారు. కౌండిన్య ధర్మం ప్రకారం గౌడ్ లంతా పర్యావరణ పరిరక్షణకు, మానవ ధర్మ పరిరక్షణకు, బహుజన వర్గాలంతా ఐకమత్యంగా ఉండేలా కృషి చేయాలని రంగోల మురళి గౌడ్ అన్నారు.కౌండిన్య జయంతిని వాడవాడలా నిర్వహించి కౌండిన్య ధర్మాన్ని ప్రచారం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గౌడులంతా గౌడ జాతి ఆవిర్భావ దినోత్సవం కార్తీక పౌర్ణమినాడు జరుపుకోవడం ఆనవాయితీ అని, తాటి ఈత వన సమారాధన, కాటమయ్య పండుగలు జరుపుకోవడం గౌడుల ధర్మమని గౌడ సంఘాల నేతలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సైదా గౌని వెంకట్ గౌడ్ జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఇందూరి సిద్ధా గౌడ్ నర్సాగౌడ్ తాటిపాముల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి అయ్యప్ప ఆలయంలో నిత్య అన్న ప్రసాదం

**సూర్య- బిక్కనూరు**

మండల కేంద్రంలో గల హరిహర పుత్ర అయ్యప్ప ఆలయంలో శుక్రవారం నుండి నిత్య అన్నదాన ప్రసాద కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నదాన సేవా సమితి అధ్యక్షులు వెంకట సుబ్బారావు చెప్పారు. గురువారం అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులతోపాటు శివమాల హనుమాన్ మాలలు ధరించిన భక్తుల సౌకర్యార్థం ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది జనవరి 20 వరకు నిత్య అన్నప్రసాద కార్యక్రమం కొనసాగుతుందని ఆయన చెప్పారు .ఇట్టి కార్యక్రమాన్ని మాల ధరించిన భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచిం చారు. భక్తుల సహకారంతో మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆల యాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భక్తులు విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నిత్య అన్నదాన ప్రసాదానికి విరాళాలు అందించిన భక్తులు ప్రతిరోజూ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో నిత్య అన్నదాన ప్రసాద సేవా సమితి ఉపాధ్యక్షులు పెద్ద బచ్చగారి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి గూడెం ఆనంద్ కుమార్,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన శు క్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముదాం మంజులకు సంబంధించిన గేదె మేత మేయడానికి వెళ్లి ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. విషయాన్ని గ్రామస్తులు విద్యుత్ సిబ్బందికి, పశు వైద్యాధికారికి వివరించారు. విషయం తెలుసుకున్న మండల పశు వైద్యాధికారి దేవేందర్ పంచనామా నిర్వహించి 92 వేల నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ కోదూరి సాయ గౌడ్ మాట్లాడుతూ పాడిగేదా మృతి పట్ల బాధిత కుటుంబానికి నష్టం జరిగిందని, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు



## బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్ ఒకరి మృతి

**సూర్య ఆర్మూర్**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెర్లికొండ ఎక్స్ రోడ్ వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై ట్రాక్టర్ బైక్ ను ఢీ కొట్టిన ఘటనలో సోలం గంగాధర్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఆర్మూర్ ఎస్సై ఇంద్రకరణ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. తొర్లికొండ గ్రామం నుండి ఆర్మూర్ వైపుగా బైక్ వస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ చిన్న రాజేంద్రప్రసాద్ అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతూ బైక్ ను ఢీకొట్టాడు. దీంతో సోలం గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రమాదవశాత్తు బావి లో పడి ఒకరు మృతి

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని పెద్దపల్లి గ్రామం లో వ్యవసాయ పొలాల సమీపంలో నీటి సమస్య తలెత్తడంతో మా పంటలకు అవసరమైన నీటిని పొందేందుకు కృషి చేస్తుండగా దురదృష్టవశాత్తు కామిశెట్టి రవీందర్ (40) ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. మృతని భార్య చేపిన కాదనం ప్రకారం మా పక్క పొలానికి చెందిన కామిశెట్టి బస్వన్న వ్యవసాయ బావిలో నీటిని రబ్బరు బకెట్ సహాయంతో తీసుకుంటూ పురుగుమందుతో కలిపి పంటలకు ఉపయోగిస్తున్నప్పుడు, గురువారం ఉదయం సుమారు 1:30 గంటల సమయంలో నీటి అవసరం పెరగడంతో నా భర్త కామిశెట్టి రవీందర్ మళ్లీ బావిలోకి దిగి నీటిని తీస్తుండగా ప్రమాదవశాత్తు అతని కాలు జారి బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడం కారణంగా నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయాడు. వెంటనే సమీపంలో పని చేస్తున్న బస్వన్నను పిలిచాను. అతనితో కలిసి నా భర్తను కాపాడేందుకు యత్నించినప్పటికీ, బావిలో నీరు ఎక్కువగా ఉండడంతో అది సాధ్యపడలేదు. చివరగా గురువారం రాత్రి 11:00 గంటల సమయంలో, బావి నుంచి నా భర్తను బయటకు తీసుకున్నప్పుడు అతను మరణించి ఉన్నాడు. రాత్రి సమయంలోనే నా భర్త మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము.రాత్రి ఆలస్యంగా సంఘటన జరిగినందున శు క్రవారం ఉదయం పోలీస్ స్టేషన్కి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. నా భర్త మృతిపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు.అని మృతని భార్య కామిశెట్టి రజి ఈ సంఘటన పట్ల దయచేసి విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపి నట్లు ఎస్. ఐ పుష్పరాజు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని అన్నారు ..



## కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య రెంజల్**

రెంజల్ మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శు క్రవారం రెంజల్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో కేకును కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. కార్తీక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి, మండల అధ్యక్షునిగా మరియు రాబోయే రోజుల్లో బోధన్ యూత్ అధ్యక్షులు ఎన్నిక కావటం జరుగుతుందని అన్నారు. ఈ వేడుకలలో దుప్పల్లి మాజీ సర్పంచ్ శనిగరం సాయ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే రాజు, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, కాంగ్రెస్ నాయకులు బాబన్న, శ్రీనివాస్ గౌడ్, గైని కిరణ్, శంషుద్దీన్, రాకేష్, బుద్ధు, సాయిలు, శివకుమార్, ఒడ్డెన్న, సురేష్, రాజు, తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోంది.

**- విగ్రహావిష్కరణ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ డీసీసీబీ చైర్మన్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణం రాజారాం దుబ్బ బుడగ జంగం కాలనిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారాం దుబ్బ బుడగ జంగం కాలనీలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజల సమక్షంలో పోచారం భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ., ప్రపంచ



ప్రజాస్వామ్య వ్యవస్థకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఎక్కువ గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను పోచారం కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు వారి ఆశయ సాధనకు సంపూర్ణంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో పట్టణ కేంద్రంలో కోటి రూపాయలతో అంబేద్కర్ భవనము నిర్మించుకున్నమని, నియోజకవర్గంలోని బాన్సువాడ పట్టణ కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక్క బుడగ జంగాల కులస్తులకు 40 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి అర్హులకు అందించిన ఘనత పోచారందే అని తెలిపారు. ఇంకా ఎవరైనా ఇల్లు లేని నిరుపేదలు మిగిలి ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ దాత పోచారం భాస్కర్ రెడ్డికి బుడగ జంగం ఆడపడుచులు మంగళ హారతులతో స్వాగతం పలికి శాలువా, దండలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు, బుడగ జంగాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు భారీగా తరలివచ్చారు.

## రెండు ఉద్యోగాలు సాధించిన గ్రామీణ ఆణిముత్యం బయ్యని శిరీష

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్ పూర్ గ్రామానికి చెందిన బయ్యని సుధాకర్, నిర్మల ల దంపతుల కూతురు బయ్యని శిరీష కు వరుసగా రెండు ఉద్యోగాలు సాధించింది. బయ్యని శిరీష తన అమ్మ నాన్నల కష్టం చూసి బాగా చదివి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలని నిర్ణయం తీసుకున్నట్లు శిరీష పేర్కొన్నారు. తండ్రి వ్యవసాయం చేస్తూ మేస్త్రీ పని కూడా చేసేవాడని, తల్లి కూలి పని చేసి కష్టపడి తనను చదివించారని వారి కష్టాన్ని వృథా చెయ్యకూడదని పట్టుదలతో చదివి వరుసగా రెండు ఉద్యోగాలకు ఎంపిక అయ్యానని, మొదట కానిస్టేబుల్ ఉద్యోగం సాధించగా, ప్రస్తుతం గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించినట్లు శిరీష తెలిపింది. రెండు ఉద్యోగాలు సాధించడం పట్ల శిరీష తల్లి దండ్రుల తోపాటు గ్రామస్తులు శభాష్ శిరీష అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో (బ్యాటరీ షాప్) ఖాదర్ భాయ్ చనిపోయిన విషయం తెలుసుకొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఖాదర్ భాయ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరంఎంతో ఆప్యాయంగా అందరితో కలిసిమెలిసి ఉండే ఖాదర్ భాయ్ అకస్మాత్తుగా మృతి చెందడం తో ఒక్కసారిగా కుటుంబంలో విషాద చాయలు అలముకోవడం తో ఖాదర్ భాయ్ కుటుంబాన్ని ధైర్యం చెప్పారు ,మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ ఎంపిటిసి సంతోష్, తదితరులున్నారు.

## ఆర్మూర్ లో ఆకాష్ ఎంటర్ప్రైజెస్ టీవీల లాంచింగ్ ప్రారంభించిన సీఎండి ఎస్ బి రెడ్డి

**సూర్య, ఆర్మూర్**



ఆర్మూర్ పట్టణంలోని ఎం జె హాస్పిటల్ రోడ్డులో లో గల కార్యాలయంలో ఆకాష్ ఎంటర్ప్రైజెస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీవీలను సంజయ్ భరత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి వారికి అనుకూలంగా ఉండే టీవీలను కంపెనీ అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఈఎంఐ పద్ధతిలో టీవీ కొనుగోలు చేసుకుని అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. 55, 65 ఇంచ్ సైజ్ కలిగిన టీవీలను మార్కెట్లో విడుదల చేస్తామన్నారు. ఆకాష్ ఎంటర్ప్రైజెస్ కంపెనీలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఎంటర్ప్రైజెస్ కంపెనీ ప్రతినిధులు శరత్ రెడ్డి, చైతన్య రెడ్డి, సదానంద్ గౌడ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ పాడ్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండలం మంగళ్ పాడ్ గ్రామంలో ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 మందికి మోతి బిందువు ఉన్నట్లు తేలింది. కంటి ఆపరేషన్ నిమిత్తం వారికి బోధన్ లోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు కే.సూర్యనారాయణ, కాశీనాథ్, కదం ప్రకాష్ రావు, గంగారెడ్డి, పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

**సూర్య, మాచారెడ్డి**



పాల్వంచ మండలంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ పార్టీ నుండి గెలిచినా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు అలాగే అధికారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ డిమాండ్**

**సూర్య,లింగంపేట్**




తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.కొందరు రైస్ మిల్లర్లు విచ్చలవిడిగా తరుగు పేరిట అధిక దోపిడీ చేస్తున్నారని తరుగు ఇస్తేనే అన్లోడ్ చేస్తామని మిల్లర్లు రైతులకు ఫోన్లు చేసి మరి బ్లాక్ మెయిల్ చేస్తూ క్వింటాలకు 5 కిలోల తరుగు తీస్తున్నారని ఇలాంటి చర్యలను జిల్లా కలెక్టర్ గారు దర్యాప్తు చేసి అలాంటి రైస్ మిల్లులపై చర్యలు తీసుకొని రైతుల కష్టాన్ని దోచుకుంటున్న రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా లింగంపేట మండలంలో కొనుగోలు కేంద్రంలోని కింద 702 ధాన్యం బస్తాల లోడుతో లారీ మాచారెడ్డి మండలంలోని భవానిపేటలో గల ఒక రైస్ మిల్ కు తరలిస్తే అక్కడ 696 బస్తాలకు రాసిచ్చారు.ఆ రైతుకు 7 బస్తాల తరుగు వచ్చిందని అన్నారు. ఇలాంటి రైస్ మిల్లర్లు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల వద్ద అందరి రైతులది లెక్కిస్తే కోట్ల రూపాయలు రైస్ మిల్లర్లు రైతుల వద్ద కొల్లగొడుతున్నారని అధికారులు దర్యాప్తు జరిపి రైతుల తరుగు డబ్బులు ఇప్పించాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని పూజలు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా**

**సూర్య, ఎల్లారెడ్డి**



కార్తీక పౌర్ణమి సందర్భంగా మదన్ మోహన్ కు మంత్రి పదవి రావాలని శుక్ర వారం ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన 300 సంవత్సరాలు కలిగిన అతి పురాతనమైన దేవాలయం విశలేశ్వర దేవాలయాన్ని శుక్రవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు వేద పండితుల ఆశీస్సులు పొందారు, ఆయన తో పాటు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులతో కలిసి ఆలయ పరిసరాల ప్రాంతం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబాకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ. అతి పురాతనమైన దేవాలయం విశలేశ్వర ఆలయం అని ఈ ఆలయానికి సుమారు 300 సంవత్సరాలు చరిత్ర కలిగి ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, అలాగే ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మంత్రి పదవి దక్కాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం మండల అధ్యక్షులు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## పోగొట్టుకున్న 3 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించిన ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్

**సూర్య, ఎల్లారెడ్డి**

మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని అసహానానికి గురైన బాధితులకు సాయం అందిస్తూ ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బొజ్జమహేష్ తన బాధ్యతను మరోసారి చాటుకున్నారు. పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్లను శుక్రవారం బాధితులకు అప్పగించారు.బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు అందించిన వెంటనే సాంకేతిక నిపుణుల సహాయంతో సిఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ అనంతరం, ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ బొజ్జామహేష్ మాట్లాడుతూ, "ప్రతి పౌరుడి సమస్యలను పరిష్కరించడం పోలీసుల కర్తవ్యమని మాకు అందిన సమాచారం మేరకు మరింత శక్తి, సాంకేతికత ఉపయోగించి, ఇలాంటి సందర్భాల్లో సత్వర సహాయం అందించేందుకు ప్రయత్నిస్తాం" అని తెలిపారు. బాధితులు తమ సెల్‌ఫోన్లు తిరిగి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తహాశీల్దార్

**సూర్య, మాక్లూర్**

మండలంలోని అమ్రాద్ తండాలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేను తహాశీల్దార్ ఆకుల శేఖర్ శుక్రవారం పరిశీలించారు.సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు.సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి స్వప్న,ఓంసింగ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 ఫలితాల్లో రాజంపేట గ్రామానికి గర్వకారణంగా రాకేష్ శర్మ...

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని రాజంపేట గ్రామానికి చెందిన కాచాపురం రాకేష్ శర్మ గురువారం ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో ఘన విజయం సాధించి, జూనియర్ అసిస్టెంట్ (ఆరోగ్య శాఖ) ఉద్యోగాన్ని సాధించాడు. రాకేష్ శర్మ తన తొలి ప్రయత్నంలోనే ఈ విజయం సాధించడం అతని కుటుంబం, గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది.రాకేష్ శర్మ చదువు, కృషి, మరియు పట్టుదలతో ఈ విజయాన్ని సాధించాడు. రాజంపేట గ్రామంలోని సాధారణ కుటుంబంలో పుట్టిన రాకేష్, అనేక కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని సాధించడంలో విజయవంతమయ్యాడు. ఉద్యోగం సాధించడమే కాకుండా, ఇది గ్రామ యువతకు మోటివేషన్‌గా నిలుస్తోంది.రాకేష్ శర్మ ఉద్యోగం పొందిన విషయం తెలిసిన వెంటనే అతని తల్లిదండ్రులు ఎంతో గర్వంగా, ఆనందంగా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. తమ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం తమ జీవితంలో ఒక మైలురాయి అని, అతని కృషి వలన వచ్చిన ఈ ఫలితం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు.రాకేష్ శర్మ విజయం అందరిని ఆహ్లాదపరిచింది. గ్రామస్థులు ఈ సందర్భంగా అతనికి అభినందనలు తెలియజేస్తూ, అతని కృషిని ప్రశంసించారు. "రాకేష్ విజయం మాకు స్ఫూర్తి," అని గ్రామ యువకులు వ్యాఖ్యానించారు. గ్రామంలో అలాంటి గొప్ప ఫలితాన్ని సాధించిన వ్యక్తి ఉండడం వారి గ్రామానికి గర్వకారణం అని పేర్కొన్నారు. రాకేష్ స్నేహితులు కూడా ఈ విజయాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఒక స్నేహితుడు మాట్లాడుతూ, "రాకేష్ మా అందరికీ స్ఫూర్తి. అతని అంకితభావం, పట్టుదల చూసి మేము చాలా గర్విస్తున్నాం. మేము కూడా అతని బాటలో నడవాలని ప్రయత్నిస్తాం," అని చెప్పాడు.రాకేష్ తన విజయం వెనుక ఎన్నో రోజుల పాటు చేసిన కఠోర ప్రయత్నం, శ్రద్ధ, మరియు క్రమశిక్షణను గుర్తు చేసుకుంటూ, "ఇది ఒక్కరోజు ఫలితం కాదు. ప్రతి రోజు నేను కొన్ని గంటలు చదువుకు కేటాయించేవాడిని. ఏదైనా అవరోధం వచ్చినప్పుడు నా కుటుంబం నా వెనుక నిలిచేది," అని చెప్పాడు. జూనియర్ అసిస్టెంట్‌గా రాకేష్ ఉద్యోగం పొందడం అతని బాధ్యతలను పెంచినట్లే, ఒక రోల్ మోడల్‌గా నిలిచేందుకు అవకాశమిచ్చింది. ఉద్యోగంలో నిష్టతో పని చేయడం ద్వారా మరింత అభివృద్ధి సాధించడానికి ఉత్సాహంగా ఉన్నాడు.రాకేష్ విజయం ఆ ప్రాంతంలో ఉన్న ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. అతను తన జీవితం ద్వారా, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, నిరుద్యోగ యువతకు ఒక మంచి ఉదాహరణగా నిలిచాడు. రాకేష్ శర్మ గ్రూప్-4లో ఉద్యోగం సాధించడం అతని జీవితంలోనే కాకుండా, అతని కుటుంబం, స్నేహితులు, గ్రామ ప్రజల జీవితాల్లో కూడా ఒక ముఖ్య ఘట్టం. ఇది రాజంపేట గ్రామ యువతకు ఒక నూతన మార్గదర్శిగా నిలుస్తోంది. రాకేష్ శర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతని భవిష్యత్ ఉద్యోగ జీవితానికి శుభాభినందనలు తెలియజేయాలి.

# అక్కచెల్లెళ్ల విజయం హన్మాల రమ్య హన్మాల వైష్ణవి..

## - గ్రూప్ ఫోర్లో ఉద్యోగాలు సంపాదించడం.. - డీఎస్సీలో ఐదవ ఆరోవ ర్యాంకు సంపాదించిన అక్కాచెల్లెళ్లు..

**సూర్య రాజంపేట ఐటమ్**

కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామం ఈరోజుల్లో ఒక గొప్ప గర్వకారణంగా నిలిచింది. ఆ గ్రామానికి చెందిన హన్మాల రమ్య మరియు హన్మాల వైష్ణవి సోదరీమణులు తమ కష్టంతో, పట్టుదలతో, విజ్ఞానంతో రెండు కీలక పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించి గ్రామాన్ని గర్వపడేలా చేశారు.

**హన్మాల రమ్య - 6వ ర్యాంక్ తో డీఎస్సీ విజయతిరుమానం**

హన్మాల రమ్య, శ్రీనివాస్ కుమార్తె, డీఎస్సీ 2024 ఫలితాలలో 6వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నారు. పాఠశాల విద్యారంగంలో ఉద్యోగం పొందటమే కాకుండా, గ్రూప్ 4 ఫలితాల్లో కూడా తాము ఎడ్యుకేషన్ డిపార్ట్మెంటులో ఉద్యోగం సాధించారు. రమ్య విజయానికి వారి కుటుంబం ఎంతో గర్విస్తుంది..

**హన్మాల వైష్ణవి - 5వ ర్యాంక్ తో అగ్రస్థానం..**

రమ్య చెల్లెలు హన్మాల వైష్ణవి, రాజేందర్ కుమార్తె, డీఎస్సీ 2024 ఫలితాల్లో 5వ ర్యాంక్ సాధించి రమ్య కంటే ముందున్న స్థాయిలో నిలిచారు. గ్రూప్ 4 పరీక్షల్లో కూడా ఆమె తగిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంటులో ఉద్యోగం పొందారు.

**వీరి విద్యా ప్రస్థానం..**

అక్కా చెల్లెళ్లు ఇద్దరూ చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. వారి విద్యాభ్యాసం క్రమంగా మెరుగు పడటానికి అనేక ప్రయత్నాలు చేశారు. వారి విద్యా ప్రస్థానం ఇలా ఉంది. చైతన్య స్కూల్ వారు పదో తరగతిని చైతన్య స్కూల్‌లో చదివి తమ బలమైన విద్యా పునాది వేశారు.



శ్రీ సాందీపని కాలేజీ: ఇంటర్మీడియట్ చదువులో కూడా వారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

**ఆర్మీ కాలేజీ: డిగ్రీ చదువును ఆర్మీ కాలేజీలో పూర్తి చేశారు.**

ఎస్‌వీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్. టీటీసి (Teacher Training Course) కోసం ఈ కాలేజీలో ప్రవేశించి అత్యుత్తమ ప్రతిభ చూపారు ఉపాధ్యాయ శిక్షణలో D.El.Ed పూర్తి చేసి తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు పునాది వేశారు.

**వీరి విజయానికి కారకాలు.**

వీరి విజయంలో కొన్ని ముఖ్యమైన అంశాలు ఉండగా, వాటిలో ప్రధానంగా: తల్లిదండ్రుల ప్రోత్సాహం. రమ్య, వైష్ణవి తల్లిదండ్రులు తమ పిల్లల విద్య కోసం ఎన్నో త్యాగాలు చేశారు. వారి కృషి, నమ్మకం ఈ విజయానికి ప్రేరణగా నిలిచింది.

**శ్రద్ధ పట్టుదల:** ఈ సోదరీమణుల శ్రద్ధ, పట్టుదల వల్లనే వారు రెండు ప్రధానమైన పరీక్షల్లో అగ్రస్థానంలో నిలిచారు.

**సంకల్ప బలం:** పిల్లలలో ఉన్న ఆత్మవిశ్వాసం వారికి అనేక కష్టాలను అధిగమించడంలో సహాయపడింది.

**సకాలంలో శిక్షణ** టిటిసి, డీఎస్సీ వంటి పరీక్షల కోసం సమయాన్ని అనుకూలంగా ఉపయోగించుకుని కష్టపడ్డారు.

**విజయాల వెనుక గ్రామం గర్వం..**

ఈ అక్కచెల్లెళ్ల విజయం చిన్నమల్లారెడ్డి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. వారి విజయం తమ కుటుంబం మాత్రమే కాకుండా, గ్రామంలోని ఇతర పిల్లలకు స్ఫూర్తిగా మారుతోంది. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఈ విజయంతో ఆత్మవిశ్వాసం కలిగింది.

సమాజానికి ఈ విజయానికి ప్రభావం హన్మాల రమ్య వైష్ణవి విజయం ద్వారా.. గ్రామీణ ప్రాంత విద్య ప్రాముఖ్యత: చిన్న గ్రామాలలోని పిల్లలు కూడా కష్టపడి మెరుగైన ఫలితాలు సాధించగలరని ఈ విజయం నిరూపిస్తుంది. ప్రమాదక విద్యా అవకాశాలు: చిన్న గ్రామాల్లో విద్య, శిక్షణ పొందే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఎంతటి విజయాలైనా సాధ్యమే మహిళా శక్తి ఇద్దరూ మహిళలుగా ఉన్న ఈ అక్కచెల్లెళ్లు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు నిరంతర శ్రమకు ఫలితం

హన్మాల రమ్య, హన్మాల వైష్ణవి ఇద్దరూ తమ విజయంతో తమ తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారు. వారి కష్టానికి మించిన ఫలితాన్ని వారి విజయాలు చూపించాయి. వారి పట్టుదల, దృఢనిశ్చయం వారికి మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని అనేక మంది యువతకు స్ఫూర్తిగా నిలిచాయి. ఈ సోదరీమణుల విజయాలు ఇంకా చాలా మందికి ప్రేరణనిస్తాయని అనిపిస్తోంది. వారు గొప్ప ఉపాధ్యాయులుగా రూపుదిద్దుకుంటారని ఆశిద్దాం.

# కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య రెంజల్**

రెంజల్ మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో కేకును కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. కార్తీక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి, మండల అధ్యక్షునిగా మరియు రాబోయే రోజుల్లో బోధన్ యూత్ అధ్యక్షులు ఎన్నిక కావటం జరుగుతుందని అన్నారు. ఈ వేడుకలలో దుప్పల్లి మాజీ సర్పంచ్ శనిగరం సాయ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే రాజు, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, కాంగ్రెస్ నాయకులు బాబన్న, శ్రీనివాస్ గౌడ్, గైని కిరణ్, శంషుద్దీన్, రాకేష్, బుద్దు, సాయిలు, శివకుమార్, ఒడ్డెన్న, సురేష్, రాజు, ఉన్నారు.



# సిద్ధిరామేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య- భిక్కనూర్**

మండల కేంద్ర శివారు లోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన దీపారాధన కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, రాజు పంతులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదాయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**సూర్య- భిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముదాం మంజులకు సంబంధించిన గేదె మేత మేయడానికి వెళ్లి ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. విషయాన్ని గ్రామస్తులు విద్యుత్ సిబ్బందికి, పశువైద్యాధికారికి వివరించారు. విషయం తెలుసుకున్న మండల పశు వైద్యాధికారి దేవేందర్ పంచనామా నిర్వహించి 92 వేల నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్ మాట్లాడుతూ పాడిగేదా మృతి పట్ల బాధిత కుటుంబానికి నష్టం జరిగిందని, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

## బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్ ఒకరి మృతి

**సూర్య ఆర్మూర్**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెర్లికొండ ఎక్స్ రోడ్ వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై ట్రాక్టర్ బైక్ ను ఢీ కొట్టిన ఘటనలో సోలం గంగాధర్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఆర్మూర్ ఎస్సై ఇంద్రకరణ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. తొర్లికొండ గ్రామం నుండి ఆర్మూర్ వైపుగా బైక్ వస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ చిన్న రాజేంద్రప్రసాద్ అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతూ బైక్ ను ఢీకొట్టాడు. దీంతో సోలం గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు బావి లో పడి ఒకరు మృతి

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని పెద్దపల్లి గ్రామం లో వ్యవసాయ పొలాల సమీపంలో నీటి సమస్య తలెత్తడంతో మా పంటలకు అవసరమైన నీటిని పొందేందుకు కృషి చేస్తుండగా దురదృష్టవశాత్తు కామిశెట్టి రవీందర్ (40) ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. మృతని భార్య చెపిన కాదనం ప్రకారం మా పక్క పొలానికి చెందిన కామిశెట్టి బస్వన్న వ్యవసాయ బావిలో నీటిని రబ్బరు బకెట్ సహాయంతో తీసుకుంటూ పురుగుమందుతో కలిపి పంటలకు ఉపయోగిస్తున్నప్పుడు, గురువారం ఉదయం సుమారు 1:30 గంటల సమయంలో నీటి అవసరం పెరగడంతో నా భర్త కామిశెట్టి రవీందర్ మళ్లీ బావిలోకి దిగి నీటిని తీస్తుండగా ప్రమాదవశాత్తు అతని కాలు జారి బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడం కారణంగా నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయాడు. వెంటనే సమీపంలో పని చేస్తున్న బస్వన్నను పిలిచాను. అతనితో కలిసి నా భర్తను కాపాడేందుకు యత్నించినప్పటికీ, బావిలో నీరు ఎక్కువగా ఉండడంతో అది సాధ్యపడలేదు.చివరగా గురువారం రాత్రి 11:00 గంటల సమయంలో, బావి నుంచి నా భర్తను బయటకు తీసుకున్నప్పుడు అతను మరణించి ఉన్నాడు. రాత్రి సమయంలోనే నా భర్త మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము.రాత్రి ఆలస్యంగా సంఘటన జరిగినందున శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. నా భర్త మృతిపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు.అని మృతని భార్య కామిశెట్టి రణి ఈ సంఘటన పట్ల దయచేసి విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపి నట్లు ఎస్. ఐ పుష్పరాజు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని అన్నారు ..